www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 15 సెప్టెంబర్ 2023
5
చిత్తూరు

కాణిపాకం బ్రహ్మోత్సవాలకు రమ్మని సిఎంకు ఆహ్వానం

ప్రజాశక్తి - బంగారుపాళ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని పూతలపట్టు నియోజకవర్గం కాణిపాకం లో గల శ్రీ స్వయంబు వరసిద్ధివినాయక స్వామి వారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు, సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి ఆహ్వానం పలికారు గురువారం విజయవాడ సీఎం క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, అర్చకులు అనంతరం స్వామివారి చిత్రపటంతో శాలువతో సత్కరించారు. వేద పండితులతో ఆశీర్వచనాలు చేశారు.

'బాబుతో నేనుంటా'...!

జీడీనెల్లూరు..

రెండో రోజూ రిలేదీక్ష
దీక్షాశిబిరాల్లో జనసేన సైతం

ప్రజాశక్తి - యంత్రాంగం

'చంద్రబాబుతో నేనుంటా' అంటూ టిడిపి శ్రేణులు రెండో రోజూ రిలే దీక్షలు కొనసాగించాయి. గురువారం జనసేన నాయకులు సైతం దీక్షా శిబిరాల వద్దకు విచ్చేసి మద్దతు ప్రకటించారు. టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తాయని అధినేత పవన్‌కల్యాణ్‌ప్రకటించిన నేపథ్యంలో జనసేన కార్యకర్తలు దీక్షా శిబిరాల వద్దకు చేరుకుని ఆనందం వ్యక్తంచేశారు. వెంకటగిరి, తలకోనల్లో చంద్రబాబుకు అంతా మంచే జరగాలంటే పూజలు నిర్వహించారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం వద్ద రిలేదీక్ష కొనసాగింది.

వెంకటగిరిలో... త్రిభువని సెంటర్లో రిలేనిరాహారదీక్ష చేపట్టారు. తెలుగు యువత ఉపాధ్యక్షులు కెవికె ప్రసాద్, సత్యనారాయణ, బీరం రాజేశ్వరరావు, పప్పు చంద్రమోహన్‌రెడ్డి, తోట కృష్ణయ్య, చాముండి రాధమ్మ పాల్గొన్నారు. పాలకేంద్రం సెంటర్లో ఉన్న టిడిపి కార్యాలయంలో డాక్టర్ మస్తాన్‌యాదవ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించారు. **వెదురుకుప్పంలో..** గంగాధర్ నెల్లూరు దీక్షా శిబిరంలో వెదురుకుప్పం మండల మాజీ అధ్యక్షులు మోహన్ మురళి, గుండయ్య, బిఎం రవి పాల్గొన్నారు. నల్లకండువాలతో నిరసన తెలిపారు. **పుత్తూరు టౌన్‌లో..** టిడిపితో కలిసి నడవాలని పవన్‌కల్యాణ్ నిర్ణయించడంతో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాలి గోపీనాథ్ హర్షం ప్రకటించారు. **రేణిగుంటలో..** పాత చెక్‌పోస్టు వద్ద బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల రిషితరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ ఎస్సీవి నాయుడు దీక్షలో పాల్గొన్నారు. టిడిపి అధ్యక్షులు నరసింహయాదవ్, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి విచ్చేశారు. **గూడూరులో..** పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగారెండో రోజు దీక్షల్లో పాల్గొన్నారు. పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా లబ్ధిపొందిన అనేకమంది తమ నాయకునికి అండగా ఉన్నారన్నారు. సిపిఐ సభ్యులు కాలేష మద్దతు తెలిపారు.

ప్రకృతిని సహజంగా ఉంచడం అందరి బాధ్యత

సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కరుణ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, ప్రకృతిని సహజంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డా.ఐ కరుణ కుమార్ చెప్పారు. "పర్యావరణ కాలుష్య నియంత్రణ, తగ్గించడం" అంశంపై స్వచ్ఛంద సంస్థలు, వివిధ పరిశ్రమలు, ఆసుపత్రుల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, పర్యావరణ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డా.ఐ కరుణ కుమార్ మాట్లాడుతూ... ఇటీవల కాలంలో చిత్తూరులో సుందరీకరణలో ప్రత్యేకత సంతరించుకుందని, నగరాన్ని సుందరంగా మారుస్తున్న కమిషనర్ డా. జె అరుణకు అభినందనలు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రకతిని సహజంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ప్లాస్టిక్ వినియోగం, పరిశ్రమల వ్యర్థాలు, ఇతరత్రా కాలుష్య కారకాల కారణంగా పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం న్యాయ వ్యవస్థ అనేక చర్యలు తీసుకుంటోందని... గతంలో ఇచ్చిన తీర్పుల కారణంగానే ప్రస్తుతం చర్యలు జరుగుతున్నాయని విషయాన్ని గుర్తించాలన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్రధానంగా కాలుష్య నియంత్రణ కోసం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలను ప్రభుత్వ శాఖలు, ఇతర వ్యవస్థలు తప్పక పాటించాలన్నారు. ప్రమాదకరమైన మెడికల్ బయో వ్యర్థాలను, పారిశ్రామిక వ్యర్థాలను నిర్దేశించిన ప్రోటోకాల్ మేరకు రీసైక్లింగ్ చేయాలన్నారు.

కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కాలుష్య నియంత్రణ కోసం

ప్రకృతిని కాపాడాలని జడ్జి పిలుపు

నగరపాలక సంస్థ ఎన్ క్యాప్ తో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రధాన కూడళ్ళలో ఉద్యానవనాలు, వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటు చేశామన్నారు. కాలుష్య నియంత్రణ మండలి జూనియర్ సైంటిస్ట్ అశోక్ మాట్లాడుతూ చిత్తూరులో నగరపాలక సంస్థ చేపట్టిన చర్యలతో పచ్చదనం పెరిగి గాలి కాలుష్యం పది శాతం మేర తగ్గిందన్నారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుపై ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో గణేష్ ఉత్సవాలు : కమిషనర్

నగరపాలక సంస్థ, పోలీసులు, గణేష్ ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి నగరంలో గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై గురువారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో పోలీసు అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం కోసం మూడు రోజులపాటు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రధానంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక లైటింగ్, క్రేన్లు, తాగునీరు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ ఏడాది పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి రోజున 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా సంప్రదాయ వంటకాలు, తణధాన్యాలు, చిరుధాన్యాలు, డ్వాక్రా సంఘాల ఉత్పత్తులతో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. హెల్ప్ డెస్క్, వైద్య బందాన్ని అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్సై భారతి, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా లోకేష్ పాల్గొన్నారు.

ప్రధాన రహదారులు శుభ్రంగా ఉండాలి : కమిషనర్

నగరంలోని ప్రధాన రహదారులను పరిశుభ్రంగా ఉంచాలనికమిషనర్ డా. జె అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ గురువారం ఉదయం నగరంలోని గాంధీ విగ్రహం కూడలి, గిరింపేట పరిధిలోని సర్కిల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గాంధీ విగ్రహ కూడలిలో అన్ని ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. దుకాణదారులు వ్యర్థాలను రోడ్లపై పడేయకుండా నిర్దేశించిన చెత్త బుట్టలో వేసేలా అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను జయప్రదం చేయాలని ఎంఎల్ఎ పిలుపు

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ప్రజల వద్దకే వెళ్లి వారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్షేత్రస్థాయి సర్వే, క్యాంపుల నిర్వహణపై నగరపాలక పరిధిలోని కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం గురువారం మురుకంబట్టులోని అపోలో ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్షేత్రస్థాయి సర్వేలో భాగంగా వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు. అందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు.

నగర కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... నగరపాలక పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. 15వ తేదీ ఉదయం నుంచే వాలంటీర్లు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు. ప్రధానంగా 30 ఏళ్ల పైబడిన వారి ఆరోగ్య పరిస్థితి, పాఠశాలల్లో ఉండే పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు.

ప్రతి ఇంట్లో ఉన్న వారి సెల్ ఫోన్ లో ఆరోగ్య సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేయించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, సీఎంఎం గోపి పాల్గొన్నారు.

ఆటో వర్కర్ల సమస్యను పరిష్కరిస్తాం

తిరుపత టౌన్ : ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి తెలిపారు. గురువారం ఆటో వర్కర్స్ సర్వ సభ్య సమావేశం జరిగింది. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ టీటీడీ నిధులు ఎక్కడో కాశ్మీర్, కన్యాకుమారిలో ఖర్చు చేసే బదులు ఇక్కడ మన తిరుపతిలో చేస్తే బాగుంటుందని, కానీ దీనికి ప్రతిపక్షాలు అడ్డుపడతున్నాయన్నారు. మీరే వాటిని తిప్పి కొట్టాలని, మీ అందరి మద్దతు కావాలన్నారు. ఆటో కార్మిక లీడర్ ,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ రామారావు , కార్పొరేటర్ అనిష్ రాయల్ , వెంకటేశ్వర్లు , టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల పొలిటికల్ సమన్వయ కర్త పులికంటి గోపినాథ్ రెడ్డి , రవి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లక్షకుంకుమార్చన సేవ

తిరుపతి సిటి : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీ కామాక్షి అమ్మవారికి లక్ష కుంకుమార్చన సేవ జరగనుంది. శ్రావణమాసంలో చివరి శుక్రవారం రోజున ఆలయంలో లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి

అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ బాల

ప్రజాశక్తి - యదమరి

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పిస్తామని యాదమరి అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ బాల తెలిపారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ప్రజాశక్తికి వివరించారు .ఆయన మాటల్లోనే... మండలంలో ఉపాధి హామీ పథకం కింద 26 గ్రామపంచాయతీల్లో ప్రస్తుతం పనులు చేస్తున్న కుటుంబాల జాబ్ కార్డులు 4937 ఉన్నాయి. ఇందులో 1500 మంది రోజువారి ఉపాధిపనులు చేస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి యాదమరి మండలానికి 235 లక్షలు అంచనాతో ఒక లక్ష 65 వేల పని దినాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు 93 వేల పది దినాలు పూర్తి చేయడం జరిగింది. 56శాతం మేర ఉపాధి కూలీలకు పనులు కల్పించాం. మండల పరిధిలో 20 లక్షల రూపాయల అంచనాలతో 52 పనులు జరుగుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి మామిడి చెట్ల పెంపకం పండ్ల తోటల పెంపకానికి 125 ఎకరాలు పండ్లతోటలు మంజూరు చేసాం. అందులో 119 ఎకరాలు మామిడి చెట్లు రైతులు నాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ పనులు కల్పిస్తూ తద్వారా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతున్నాం. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పథకం కింద గ్రామాల్లో కమ్యూనిటీ ల్యాండ్స్ నందు

ఉపాధి కూలీలతో బాల

నీటి నిల్వకుంటలు, పశువులు నీళ్లు తాగే కుంటలు ,గుట్టల్లో కందకాలు, గ్రామీణ ప్రాంత రహదారుల చెట్ల పెంపకం, ఫీడర్ చానల్స్, సప్లై చానల్స్ ,క్యాటిల్ ఫండ్స్, బండ్ ప్లాంటేషన్, మామిడి చెట్ల చుట్టూ కందకాలు, మొదలైన పనులు చేపట్టుకోవచ్చని రైతులకు సూచించారు. గ్రామాల్లో ఉపాధి కూలీలకు ప్రతి శుక్రవారం రోజుగారి దివాస్ పేరుతో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ఉపాధి పనులను గుర్తించి పనులు చేసే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నాం. ఉపాధి పథకం కింద సన్న చిన్నకార రైతులకు ఐదు ఎకరాల లోపల ఉన్నవారికి మామిడి చెట్ల పెంపకం, సీతాఫలం, అల్లనేరేడి, డ్రాగన్ ఫ్రూట్స్, జామ, ఉసిరి, మునగ, కొబ్బరి చెట్ల పెంపకం రైతులు పెంచుకోవచ్చు. మునగ పంటను పెంచేందుకు రైతులకు అర ఎకరాకు 50 వేలు, ఒక ఎకరాకు లక్ష రూపాయలు ఉపాధి పథకం రైతులకు బిల్లులు వెసులుబాటు ఉంది. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు వీలుంటుందని తెలిపారు. ఉపాధి పథకం కింద వ్యవసాయ రైతులకు కావలసిన పనులు ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు జ్యోతిరావు పూలే నూతన భవన ప్రారంభోత్సవం :కలెక్టర్

చిత్తూరు అర్బన్: చిత్తూరులో పి వి కె ఎన్ డిగ్రీ కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించిన మహాత్మా జ్యోతి రావు పూలే భవనాన్ని శుక్రవారం ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణస్వామి, జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, వద్ధాప్య, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖమాత్యులు ఉషశ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, ఇంధన, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ వనరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా, జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపి లు, ఎం ఎల్ సి లు, శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

షికారీల ఇళ్లకు భద్రత కల్పించాలి : సిపిఐ

తిరుపతి టౌన్ : రేణిగుంట మండలం తూకివాకం గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలకాలనీ షికారీల ఇళ్లకు రక్షణ కల్పించాలని, లేకుంటే 18న సిఎం కాన్వాయ్‌ను అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హెచ్చరించారు. గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట షికారీలు పూసలు, దారాల దుకాణం ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటూ తమ ఇళ్లకు రక్షణ కల్పించాలని ధర్నా నిర్వహించారు. పి.మురళి మాట్లాడుతూ గత యాభై సంవత్సరాలుగా షికారీలు ఇళ్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారని, అలాంటిది ఎస్టీ కులానికి చెందిన నక్కలోళ్లను ఇళ్లు ఖాళీ చేయమని చెప్పడం అప్రజాస్వామికమన్నారు. కలెక్టర్ స్పందించి నక్కలోళ్లకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ప్రకటించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.శ్రీరాములు, ఎన్‌డి రవి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీహరికోటలో ఐఎస్ఆర్ఓ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

శ్రీహరికోటలో ఐయస్ఆర్వో రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం గురువారం జరిగింది. ఈ మీటింగుకు 10 ఐయస్ఆర్వో సెంటర్లనుండి 60 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మీటింగు షార్ లో 3 రోజులు జరుగుతుంది.

ఈ మీటింగుకు షార్ డైరెక్టర్ ఏ.రాజరాజన్ ముఖ్య అతిథిగా ప్రారంభోత్సవం చేసారు. కంట్రోలర్ యం.శ్రీనివాసులు రెడ్డి డెలిగేట్స్ కు శుభ సందేశము తెలియజేస్తూ ఆహ్వానించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యం.శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించారు.

నాడునేడు నిధులతో అందంగా కనిపిస్తున్న పాఠశాల

మండలంలో 64 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలల్లో మొత్తం 3202 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి విద్యబుద్దులు నేర్పుటకు 108 మంది ఉపాధ్యాయులు ఉండవలసి ఉండగా ప్రస్తుతం 90మంది ఉపాధ్యాయులు ఉన్నారు. 18మంది ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున నాలుగు సబ్జెక్టులకు ఒకే ఉపాధ్యాయులతో విద్యాబుద్ధులు నేర్పాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారు.

జగన్ మామయ్యా...
నాడు-నేడు సరే... ఉపాధ్యాయులేరి..?

ప్రజాశక్తి - ఓజిలి

జగన్ మామయ్య చెప్పింది నిజం.. నాడు-నేడుతో పాఠశాలలు కార్పొరేట్‌ను తలదన్నేలా ఉన్నాయి.. చుట్టూ ప్రహరీగోడ, విశాలమైన మైదానం.. అందమైన పెయింటింగ్‌లతో తరగతి గదులు.. పచ్చదనంతో పాఠశాలలు చాలా బాగున్నాయి.. అయితే ఉపాధ్యాయులు లేకుండా అందమైన భవనాల్లో 'అమ్మఒడి' కిట్లు ఒళ్లో పెట్టుకుని విద్యార్థులు కూర్చుని వస్తున్నారు. విద్యార్థులకు సరిపడా టీచర్లు లేకపోవడంతో పాఠాల్లో వెనకబడిపోతున్నామని, ఇప్పటికే పాఠశాలలు తెరచి మూడు నెలలయ్యిందని, ఉపాధ్యాయులు లేక పాఠ్యాంశాలు అర్థం కావడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వాపోతున్నారు.

ప్రాథమిక విద్య అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి చిన్నారికీ విద్యనందించే బాధ్యత పాలకులపై ఉంది. ఆ దిశగా విద్యార్థులకు విద్య సౌకర్యాలు కల్పించి విద్యాబుద్ధులు నేర్పించాలి. పాలకులు మాత్రం ఆ దిశగా దష్టి సారించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రాథమిక విద్యావ్యవస్థ నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడిపోతుందని పలువురు వాపోతున్నారు. మండలంలో నాడు-నేడు కింద సుమారుగా రూ.కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాల భవనాలు నిర్మాణాలతో పాటు పాత భవనాల మరమ్మతుల పనులు కూడా జరుగుతున్నాయి. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు వెచ్చించింది. భవన నిర్మాణాలు మాట సరే కానీ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులు ఏరి అన్న ప్రశ్న ప్రజలలో తలెత్తుతోంది. విద్యార్థులకు సబ్జెక్టులపై పూర్తి అవగాహన లేక విద్యార్థులు వెనుకబడి పోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించకపోవడం పట్ల మెరుగైన విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారని విద్యార్థుల, తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. పేద పిల్లల విద్య పట్ల చిన్నచూపు సమంజసం కాదంటూ పలువురు నిలదీస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఒక్కొక సబ్జెక్టుకు ఒక్కొక్క ఉపాధ్యాయులతో విద్యాబుద్ధులు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఒప్పంద ప్రతిపాదన మీద రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమిస్తే విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించినట్లు ఉంటుందని ఆ దశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

తిరుపతిలో డబుల్ డెక్కర్ బస్సు

గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి చొరవతో తిరుపతి ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్సు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ మేడ్ ఫుల్ ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్ గురువారం మధ్యాహ్నం తిరుపతి శివార్లకు చేరుకోగానే భూమన అభినయ్ ఆధ్వర్యంలో ఎదురెళ్లారు. తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ గంగమ్మతల్లి ఆశిస్సులతో తిరుపతి అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. తిరుపతి ప్రజారవాణా వ్యవస్థలో ఇది మరో ముందడుగని అన్నారు. అవసరాలను బట్టి భవిష్యత్‌లో మరిన్ని డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ప్రయోగాత్మకంగా ఒక బస్సును అందుబాటులోకి తెచ్చామని, ప్రజా స్పందన బాగుంటే భవిష్యత్‌లో మరిన్ని డబుల్ డెక్కర్ బస్సులను తీసుకొచ్చే అంశాన్ని నగర పాలక సంస్థ పరిశీలిస్తుందని చెప్పారు.

డబుల్ డెక్కర్ ట్రయల్‌రన్

తిరుపతిలో పరుగులు తీసిన డబుల్‌డెక్కర్

తిరుపతి స్మార్ట్ సిటీ పథకంలో రెండు కోట్ల 31 లక్షలతో డబుల్ డెక్కర్ బస్సును కొనుగోలు చేశారు. గురువారం ఆర్టిసి అధికారులకు ఈ బస్సును అందజేశారు. తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతి 150 బైపాస్ రోడ్డు మీదుగా దీన్ని ట్రయల్ రన్ నిర్వహించారు. అక్కడినుంచి కరకంబాడి రోడ్డు తిరుమల బైపాస్ రోడ్ ట్రయల్ రన్ నిర్వహించినట్లు ఆర్టిసి అధికారులు పేర్కొన్నారు. త్వరలో తిరుపతి ప్రజలకు ఈ బస్సు అందుబాటులో తీసుకురానున్నారు. డబుల్ డెక్కర్ బస్సు ఇప్పటికే ముంబై ,హైదరాబాదులో యాత్రికుల కోసం నడుపుతూ ఉన్నారు. తిరుపతి వచ్చేవారి కోసం ఈ బస్సు నడపాలని భావిస్తున్నారు

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనపల్లి పంచాయతీ పరిధి లోని వడ్డిండ్లు లో పూజారి వెంకటస్వామి కుమా రుడు పూజారి సుబ్రహ్మణ్యం బుధవారం అనారోగ్య సమ స్యతో మరణించిన విషయం సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డి తెలిసింది. సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేసి వైఎస్ ఆర్ బీమా పథకం ద్వారా దహన సంస్కారాలకు పది వేల రూపాయలు తక్షణ సాయంగా అతని భార్య హేమావతి కి అందించారు. మిగిలిన తొంబై వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తామని రేణుక శంకర్ రెడ్డి వారి కుటుంబానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఆచారి, టీచర్ నారాయణప్ప, వాలంటీరు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ భాషా దినోత్సవం

ప్రజాశక్తి-యాదమరి: యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో జాతీయ భాష అయిన హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రధానోపా ధ్యాయులు గిరిరాజ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సమా వేశంలో హిందీ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, షహనాజ్ ఖానమ్, కల్పన పాల్గొన్నారు. వీరు విద్యార్థులకు హిందీ భాష గొప్పతనం గురించి, స్వాతంత్రోద్యమ కాలంలో భారత జాతి అంతటినీ ఏకతాటిపై నిలపడానికి హిందీ భాష ఉపయోగపడిన తీరును వివరించారు. భారతదేశం లోనూ,ప్రపంచంలోనూ హిందీ భాష వాడుకను ప్రోత్సహిం చాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థీ హిందీ భాషను నేర్చు కోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: హిందీ కవయిత్రుల గురించి తెలుసు కోవాలని హిందీ ఉపాధ్యా యురాలు శుభలక్ష్మి అన్నారు. గురువారం మండ లంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవం ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు దేవకి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయు రాలు శుభ లక్ష్మీ మాట్లాడుతూ హిందీ మన జాతీయభాష అని, దీన్ని అందరూ మాట్లాడడం నేర్చుకోవాలని హిందీ నేర్చుకున్న వారు యావత్ భారత దేశంలో ఎక్కడైనా ఉపాధి పొందవచ్చన్నారు. అనంతరం తులసీదాసు,కబీర్ దాస్,సూర్ దాస్ మీరాబాయ్,శుభద్రాకుమారి చౌహాన్,మహాదేవి వర్మ,దినకర్,ప్రేమచంద్,రహీం లాంటి హిందీ కవుల వేష ధారణలతో విద్యార్థులు ప్రదర్శించిన రూపకం అందరినీ ఆకట్టు కుంది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు షంషీర్ ఖాన్ వెంకట స్వామి, విజయకుమారి, అన్నపూర్ణాదేవి, కేశవులు జయప్రకాష్, వెంకటరమణ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మన జాతీయ భాష ద్వారా జాతి సమైక్యత చాటుదామని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి అన్నారు. గురువారం హిందీ దివస్ ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మనుషులను, సమైక్యం చేయడానికి సంస్కృతి సంప్రదాయాలు భావజాలాన్ని కలపడానికి జాతీయ భాష అయిన హిందీ తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులు ఇటుకలతో హిందీ దివస్ అని అక్షరాకృతిని నిర్మించారు. ఈ అక్షరాకృతి చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, మాధవన్, వాణిశ్రీ, ఆంజప్ప,గంగాధర్ పాల్గొన్నారు.

విజయం విద్యాసంస్థల్లో..

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకొని గురువారం స్థానిక విజయం విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి, అక్కడ మీకు డైరెక్టర్ శైలజ కుమారి, ప్రిన్సిపాల్ కౌసల్య ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు హిందీ భాషా దినోత్స వాన్ని పురస్కరించుకొని విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు హిందీ భాషను తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భాష అభివృద్ధి కోసం కృషిచేసిన ఎంతో మహానుభావులను గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నిత్య రూపకాలు అలరించాయి.

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ ఘనంగా నిర్వహించారు. దేశం మొత్తం హిందీ భాష ప్రాచుర్యంలో ఉందని మాతృభాష తర్వాత హిందీ నేర్చుకొని మాట్లాడగలిగితే దేశం మొత్తం ఎక్కడికి వెళ్లినా భాష సమస్య లేకుండా తిరిగి రావచ్చని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. అనంతరం విద్యార్థులు హిందీ భాషలో అనర్గళంగా మాట్లాడుతూ తమ ప్రావీణ్యాన్ని చాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట రమణారెడ్డి, సీనియర్ హిందీ పండితులు మృదులా దేవి, నీరజ, రిజ్వాన్లు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌కు సత్కారం

బ్రహ్మోత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన చైర్మన్

ప్రజాశక్తి -నగరి : టీటీడీ చైర్మన్ కరుణాక ర్‌రెడ్డిని మంత్రి ఆర్‌కె రోజా ఆమె సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి దుశ్శాలువలతో, గజ మాలతో సత్కరించారు. గురువారం తిరుమల బ్రహ్మోత్సవాలను ఆహ్వా నించ డానికి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మంత్రి ఆర్కేరోజా స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనను ఘనంగా సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

అభివృద్ధికి నిధుల కొరత లేదు

- జడ్‌పి చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి -వి కోట : జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కు నిధులు కొరత రానివ్వబోమని చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రమైన వి కోటలోని శ్రీ శక్తి భవనం వద్ద గురువారం ఎంపీపీ యువరాజ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని మండల పరిధిలో చేపట్టిన నాడు నేడు పథకం పనులను వంద శాతం పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విద్యా వ్యాప్తి కోసం చేపట్టిన చర్యలు దేశం లోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన సచివాల వ్యవస్థలో ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని అర్హులకు అందించేందుకు వాలంటీర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. నవరత్నాలు పథకం ద్వారా అభివృద్ధి పనులను ప్రజలకు అందించగలిగామన్నారు. అంతకు ముందు శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లు గా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ చిట్టిబాబు సూచించారు. అంతరాష్ట్ర సరిహద్దు మండలమైన రిపోర్టర్లు దొంగ ఓట్లు నమోదును అరికట్టేందుకు ఓటరు జాబితాకు ఆధార్ ను అనుసంధానం చేయాలని జడ్పీ చైర్మన్ సూచించారు. డీకేటి భూములు విక్రయించే హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దానికి రైతులు సహకరించాలని తహశీల్దార్ కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వివరాలను ప్రజలకు తెలియజేసి వారికి లబ్ధి చేకూర్చేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని వైద్య శాఖ అధికారులు కోరారు. ఈనెల 30 నుండి ప్రతి కుటుంబం నుండి గుర్తించిన దీర్ఘకాలికవ్యాధులు ఉన్న వారికి వైద్య సహాయం అందించనున్నట్లు తెలిపారు. వి కోట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో తాగునీటి సమస్య ను తీర్చిన జడ్పీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని జగనన్న కాలనీలకు పూర్తిస్థాయిలో విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసామని అర్హులైన రైతులకు యుద్ధ ప్రాతిపదికన బోర్ బావులకు విద్యుత్ కనెక్షన్లు అందించాలని అధికారులను ఆదేశించారు. జేజేఎం పథకం కింద గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీరు అందే విధంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలోని అన్ని సచివాలయాలకు మరుగుదొడ్లు మంజూరు చేశామని వాటి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తీవ్ర వర్షంతో మండలంలో వేరుశనగ సాగు గణనయంగా తగ్గిందని ప్రత్యామ్నాయంగా 80శాతం సబ్సిడీతో ఉలువలు అందిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు సభ దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో మంజూరై ఇంకా ప్రారంభం కానీ ఇళ్లను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు 100శాతం పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. సర్పంచులు ఎంపీటీసీలు గ్రామస్థాయిలో లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులకు సహకరించాలన్నారు. మండలంలోని 46 గ్రామ సమైక్యలలో సుమారు 18,600 మంది సభ్యులు ఉన్నారని అర్హులైన ప్రతి మహిళకు జగనన్న ఆసరాఅందే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. మండలంలో జగనన్న పాల వెల్లువ ద్వారా ప్రస్తుతం రోజుకు 20వేల లీటర్లు పాలు సేకరణ జరుగుతుందని దీనిని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ గ్రాంట్లు కింద మండల పరిధిలో చేపట్టిన రోడ్ల వివరాలు సభ్యులకు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు మౌలిక వసతులు కల్పించి జిల్లాలో మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నదే తన లక్ష్యమని జడ్పీ చైర్మన్ సభ్యులకు వివరించారు. సమావేశానికి హాజరుకాని ఆర్ అండ్ బి అధికారులకు మెమో అందించాలన్నారు. మండలంలోని శ్మశాన వాటికల అభివృద్ధి, ఆధునికరణకు మౌలిక వసతుల కల్పనకు జిల్లా పరిషత్ నుంచి నిధులు విడుదల చేస్తామన్నారు. మండలంలో ఉద్యాన శాఖ అధికారులు అర్హులై న రైతులకు సబ్సిడీలు త్వరితగతిన అందజేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో ఏనుగుల దాడుల నుండి ప్రజలను రక్షించాలని పంటలను కాపాడాలని సభ్యులు కోరారు. బాలికల వసతి గృహ ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ దశలో ఆగిపోయిన 19 అంగన్‌వాడీ కేంద్రాలు మరమ్మతులకు కూడా నిధులు విడుదల చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సభ్యులు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాల గురునాథ్, జిల్లా పరిషత్ సలహా మండలి సభ్యులు గౌస్, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్ రెడ్డి ,తమీంఖాన్, సింగిల్ విండోస్ అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కూలీ బిడ్డ కలెక్టర్లు కావాలనేది జగనన్న లక్ష్యం

-డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి -కార్వేటినగరం: కూలి బిడ్డ కూడా కలెక్టర్లు కావాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యాక్రమానికి ముఖ్య అతిథతిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుం దన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో అమ్మ ఒడి, విద్యాదీవెన వంటి పథకాలు అందించడమే కాకుండా, యూనిఫామ్‌తో ఇతర సామగ్రి పంపిణీ చేసి ప్రతి ఒక్కరికీ కార్పొరేట్ స్థాయిలో ఆంగ్ల మాధ్యమాన్ని అందించడానికి కృషి చేస్తున్న వ్యక్తి జగనన్న అని గుర్తు చేశారు. ఎంతటి గొప్పవారైౖ ఆర్థిక నేరానికి పాల్పడితే జైలు శిక్ష తప్పదన్నారు. చంద్రబాబు. స్కిల్ స్కాం చేసి జైలుకు వెళ్లితే దత్తపుత్రుడు. ప్రజా ధనాన్ని దోచేసి గజ దొంగగా జైలు ఊచలు ఎంచుతున్న చంద్రబాబును సాక్షాధారాలతో అరెస్టు చేస్తే రాజకీయం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అనంతరం 201 మందికి నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి,మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, లబ్దిదారులు పలువురు పాల్గొన్నారు.

'ఆయుష్మాన్‌భవ'లో పిల్లలకు టీకాలు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయన పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంగినాయన పల్లి అంగనవాడీ కేంద్రంలో ఎం పి హెచ్ ఈ ఓ, కె లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం ఆయుష్మాన్ భవ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లలకు సంక్రమిత అసంక్రమిత వ్యాధులకు మానసిక వ్యాధులు తదితర పరీక్షలు జరిపి మందులు ఇస్తారని, మిషన్ ఇంద్రధనస్సు వ్యాధి నిరోధక టీకాల కార్యక్ర మంలో సావిత్రి ఆరోగ్య విద్య బోధిస్తూ వ్యాధి నిరోధక టీకాల వల్ల పిల్లలు ప్రాణాం తకమైన వ్యాధుల నుండి రక్షింప బడతారని సకా లంలో పిల్లలకు టీకాలు వేయిం చాలని, తల్లిపాలు ప్రాముఖ్యత కుటుంబ నియంత్రణ గురించి తెలిపారు గర్భవతు లకు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, మందులు అందించా రు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఓ కే లక్ష్మీనారాయణ, హెల్త్ సూపరువైజర్ టి శ్రీదేవి, సిహెచ్‌ఓ సాయి దివ్య, ఏఎన్ఎం నాగేశ్వరమ్మ, ఆశ రెడ్డమ్మ, అంగన్‌వాడీ టీచర్ సుగుణ, గర్భవ తులు, బాలింతలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజ : ఎంపిపి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: దేశంలోనే అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ వైసిపి ప్రభుత్వమని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. గురువారం మండలానికి నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరుపులైన పేదలు సంక్షేమ పథకానికి అర్హత ఉంటే దరఖాస్తు చేసుకున్న వెంటనే లబ్ధిదారులకు లబ్ధి చేకూరుస్తోందని అందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉంటూ ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలుపుదామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాగ రెడ్డి, వైస్ ఎంపీపీ జీడి బాబు, వైసిపి జిల్లా కార్యదర్శి తమ్మి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బాబు రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు హరినాథ్, రమేష్ బాబు, ఫజిల లతీఫ్, పూల శంకర్ రెడ్డి, భాస్కర్, అఖిల జాఫర్, అమర్‌నాథ్ రెడ్డి, భార్గవ్, మురళి, రవికుమార్, చంద్రశేఖర్, ఎంపీటీసీలు మోహన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ ఎర్రబెల్లి శ్రీనివాసులు, నాయకులు ప్రసాద్ రెడ్డి,మార్కొండయ్య పింఛన్ లబ్ధిదారులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-నగరి : స్థానిక పెన్షనర్స్ భవనంలో గురువారం రమాదేవి హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వంద మంది రోగులు ఈ శిబిరంలో పాల్గొని వైద్యచికిత్సలు అందుకున్నారు. నరాలు, ఎముకలు, బిపి, మధుమేహం సంబంధిత వ్యాధులకు వైద్యులు శరణ్య, వినయ్ పరీక్షలు నిర్వహించారు. విచ్చేసిన వారికి ఆర్యోగ్యపరమైన సూచనలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన ఏర్పారిచారు. వైద్యసేవకు విచ్చేసిన వారిలో 10 మంది రోగులను ఉన్నత వైద్యచికిత్సల నిమిత్తం తిరుపతిలోని తమ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి పీఆర్వో రఘు నాథ్, విశ్రాంత ఉద్యో గుల సంఘ అధ్యక్షులు జయ చంద్రు, ప్రధాన కార్యదర్శి బాల సుబ్రమణ్యం, సభ్య లు రామ చంద్రన్, జయరామన్, రాజేంద్రు డు, జనార్ధన్, కైలాసం, మునిరెడ్డి, జయరాం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -బంగారుపాలెం: విద్యుత్ షాక్‌తో గంగిరెడ్డు మృతి చెందింది. ఆ యజమానికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి హామీఇచ్చారు. ఈ మేరకు గురువారం మండలంలోని మొగిలి వెంకటగిరి గ్రామంలో గంగిరెడ్డు యజమానికి ఆర్థిక సహాయం విద్యుత్ శాఖ ఏ ఈ రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సిరీస్ రెడ్డి మాట్లాడుతూ గత నెల హైవే బ్రిడ్జి సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర విద్యుత్ షాక్ తో ఒక గంగిరెడ్డు చనిపోయిందని పీలేరు నుండి బతుకుతెరువు కోసం వలస వెళుతున్న వారికి ఆ గంగిరెడ్డే ఆధారం కావడంతో ఆర్థికంగా చితికి పోతున్నామని విన్నవించారు. స్పందించిన ఎంపీపీ శిరీష్ రెడ్డి జిల్లా విద్యుత్ శాఖ అధికా రుల సంప్ర దించి వారికి 60వేలు నగదు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్థికంగా ఆదుకున్నందుకు ప్రభుత్వానికి ,అధికా రులకు ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గంగిరెడ్డు యజమాని, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి - కార్వేటినగరం: మండలంలో వివిధ కారణాల వల్ల మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి గురువారం ఈస్టు ఏఎడబ్ల్యూ, కొల్లాగుంట గ్రామాలకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదరికంతో అల్లాడుతూ బుట్టలు అల్లి పిల్లల్ని విదేశాలకు వెళ్లే ఉన్నత చదువులు. చదివించిన తన ప్రాణ స్నేహితుడు దేశయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. ఎప్పుడూ తమ గెలుపునకు కృషి చేసిన వ్యక్తి లేకపోవడం జీర్ణించుకో లేక పోతున్నానన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా కొల్లాగుంట దళితవాడకు చెందిన వైసిపి నాయకుడు రాజ రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందడం పార్టీకి తీరని లోటన్నారు. మంత్రి కొల్లాగుంట గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని ఓదార్చి అన్నివిధాల అండా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. మంత్రి వెంట ఎంపీపీ లతబాలాజీ, సర్పంచులు దనంజయవర్మ, దివ్య, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు. మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో మోహనమురళీ, నాగభూషణం, సురేష్ బాబురెడ్డి, నాయకులు శేషాద్రి, మాజీ ఏఎంసీ చైర్మన్ క్రిష్ణయ్యయాదవు వెంకటరత్నం, గాంధీ, చందురాజు పాల్గొన్నారు.

ఓపెన్ హార్ట్ సర్జరీకి ఆర్థిక సాయం

- బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి రూ.6 లక్షలు మంజూరు చేయించిన మంత్రి



ప్రజాశక్తి- నగరి : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తానెప్పుడూ ముందుంటానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్కేరోజా మరోమారు నిరూపించారు. గురువారం తన నివాస కార్యాలయం వద్ద పుత్తూరు మండలం తిరుమల కుప్పం గ్రామానికి చెందిన పి గురుస్వామి నాయుడుకు ఓపెన్ హార్ట్ సర్జరీకి రూ. 6 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించారు. ఇటీవల మండలంలో మంత్రిని కలిసిన బాధితుని కుటుంబ సభ్యులు గురుస్వామి నాయుడు పరిస్థితిని మంత్రికి వివరించారు. గుండె సంబంధిత వ్యాధి సోకిందని ఓపన్ హార్ట్ సర్జరీ చేయించాలని వైద్యులు సూచించినట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు తెలపడంతో తమ ఏం చెయ్యాలో తోచలేదంటూ మంత్రి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేయించి రూ.6 లక్షలు మంజూరయ్యేలా చేశారు. గురువారం సహాయనిధి చెక్కును భాదిత కుటుంబానికి అందచేశారు. తమ బాధను అర్థం చేసుకొని వెనువెంటనే స్పందించిన మంత్రికి బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు (ఫైల్ ఫోటో)

'జగనన్నకు చెబుదాం..'కు 102 అర్జీలు

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమీ పం లోని సమా వేశపు గదిలో నిర్వహిం చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మొత్తం 102 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 69 అర్జీలు రాగా, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ కింద 10 అర్జీలు వచ్చాయి. సివిల్ సప్లై, హౌసింగ్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, అటవీ శాఖ, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, డ్వామా, సిరికల్చర్ తదితర శాఖలకు సంబంధించి ఏక సంఖ్య అర్జీలు వచ్చాయి. రెవెన్యూ శాఖలోని అధికంగా సమస్యలు ఉండ డంతో ప్రజలు అధిక సంఖ్యలో అర్జీలను సమర్పించడం గమనార్హం. ఇదే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కందూరు గ్రామంలోని బ్రాహ్మణులు, ఆర్యవైశ్యులు కలసి శ్మశాన స్థలం ఆక్రమణ, దారి సమస్య పై జాయింట్ కలెక్టరుకు అర్జీ అందజేశారు. ఇంకా పంట పొలాలపై ఏనుగుల దాడులు, కొన్ని శాఖలలో లబ్ధిదారులకు బిల్లులు చెల్లించలేదని అర్జీలు సమర్పిం చారు. వీటన్నిటిని పూర్తిస్థాయిలో పరిశీలించి సాధ్యమై నంత తొందరగా పరిష్కారానికి నోచుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులను ఆదేశించారు.

సైనికులపై ఉగ్రవాదుల దాడి బాధాకరం

ప్రజాశక్తి -పుంగనూరు: జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో ముగ్గురు జవాన్లు, అధికారులు చనిపోవడం అత్యంత బాధాకర మైన విషయమని జిల్లా ప్రియాంక సేవా దళ్ అధ్యక్షుడు ఎస్ సజ్జాద్ బాష అన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ బిజెపి జమ్మూ కాశ్మీర్లో సైనికులకు పూర్తి భద్రత కల్పించాలని, వాళ్లకి బుల్లెట్ ప్రూఫ్ వస్త్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్లో పండితులు, సైనికులు అధికారులకు పూర్తి రక్షణ బాధ్యత కేంద్ర ప్రభుత్వమే కల్పించా లన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జమ్ము కాశ్మీర్లో పర్యటించి శాంతిని నెలకొల్పాలని కోరారు.

గాడిచర్లకు ఘన నివాళి

ప్రజాశక్తి -పలమనేరు: గ్రంథాలయ ఉద్యమ నాయకుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి సందర్భం గా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఘనంగా గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి. తులసి నాథం నాయుడు మా ట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు గా, పత్రికా రచయితగా, సాహితీ కారుడుగా, గ్రంథాలయ ఉద్యమ నాయకుడుగా గాడిచర్ల తెలుగు జాతికి విశేష సేవలు అందిం చారన్నారు. గాడిచర్ల స్ఫూర్తితో నీరు యువత ముఖ్యంగా విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో సంస్థ కార్యదర్శి పుష్ప, శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

చెరుకు, వరి, వేరుశనగ పంటల క్షేత్ర సందర్శన

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండలంలోని కొత్తపల్లి వివి పరం గ్రామ పంచాయతీలలో వివిధ రకాల పంటలపై క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రోగ నివారణకు సూచనలు, సలహాలను చిత్తూరు డాట్ సెంటర్ విస్తరణాధికారి రాజేంద్ర, డిఆర్సి ఏ డి ఏ నాగపద్మజి పద్మజ రైతులకు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని కొత్తపల్లి వివి పురం గ్రామ పంచాయతీలలో పంట పొలాలలో రైతులు పండిస్తున్న చెరుకు వేరుశనగ, వరి పై క్షేత్రస్థాయిలో రోగాలను గుర్తించి వాటి నివారణకు ఏ ఏ మందులు పిచికారి చేయాలని సూచనలు , సలహాలు ఇచ్చి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్, ఎంపీ ఈవో శివకుమార్ ,వి ఎస్ ఏ భరత్ , రైతులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల రిలే దీక్షలు

ప్రజాశక్తి -బంగారు పాళ్యం: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్ష మేము సైతం కార్యక్రమం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బుస జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు మాట్లాడుతూ చెయ్యని నేరానికి చంద్రబాబునాయుడు పై కేసులు నమోదు చేసి జైల్లో ఉంచారని గడిచిన శని ఆదివారాలు ఆంధ్రప్రదేశ్ మొత్తం భయభ్రాంతులకు గురిచేసి పార్టీ నాయకులను కార్యకర్తలను ముందస్తు అదుపులో తీసుకుని అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎల్లవేళలా మద్దతు ఉంటుందని సిల్క్ వే లో అక్రమ నిధులు మళ్లింపు జరిగిందని కేసులు నమోదు చేయడం చాలా దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోక ప్రకాష్ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు రమేష్, నాయకులు గిరిబాబు, నాగేశ్వరరావు, నేతాజీ, సుదర్శన్ నాయుడు, కృష్ణకుమారి, రాధిక పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: వైసిపి ప్రభుత్వంలో ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైలు నుండి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ థామస్ అన్నారు. చంద్రబాబుతో మేము అనే కార్యక్రమంలో భాగంగా గంగాధర్ నెల్లూరులో గురువారం నియోజవర్గం చెందిన పలువురు టిడిపి నేతలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై రాష్ట్రం తో పాటు దేశం, విదేశాల్లో ఉంటున్న తెలుగువారితో పాటు అక్కడ ప్రముఖులు సైతం తీవ్రంగా ఖండిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన ఇన్‌చార్జి పొన్నా యుగంధర్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈరోజు రాజమండ్రిలో రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన కలిసే ముందు కు సాగుతుందని ప్రకటించడం సంతోషదాయ కమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కృష్ణమనాయుడు, రిటైర్డ్ ఎస్పీ చిన్నస్వామి, వెంకటేష్, శ్రీధర్ యాదవ్ , స్వామి దాస్, దేవ సుందరం, జ్యోతిరెడ్డి, ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించిన ఎంఈఓ

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఎస్ నడింపల్లి పంచాయతీ లోని సూరయ్య గారి పల్లి ఉన్నత పాఠశాలను, నడింపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ2 శివ రత్నమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి చదువు పట్ల ఎంతో శ్రద్ధ వహిస్తూ ఎన్నో కార్యక్రమాలను పాఠశాలల్లో అమలుపరుస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతోందని ఇందుకోసం పాఠశాల సిబ్బంది కూడా విద్యార్థులకు సరైన రీతిలో అర్థమయ్యే విధంగా బోధనలు చేసి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరే విధంగా చూడాలని సిబ్బందిని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు వండి వడ్డించాలని వంటల అమ్మలకు ఆదేశం చారు. సూరయ్య గారి పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెలెక్షన్స్ విధానాన్ని దగ్గరుండి పరిశీలించారు.

జగనన్న సురక్షపై శిక్షణ

ప్రజాశక్తి -సోమల: జగనన్న సురక్ష ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న సందర్భంగా మండలంలోని వాలంటీర్లకు, ఆరోగ్య వైద్య సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని సదుం, కందూరు గ్రామాలలో నిర్వహించారు. 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో వాలంటీర్లు వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన కాల పట్టిక లోని వివరాల ప్రకారం సర్వే నిర్వహించి ప్రతి కుటుంబంలోని అందరి ఆరోగ్య వివరాలను సేకరించి అవసరమైన వారికి టోకెన్లను అందజేసి తద్వారా వారికి వైద్య సేవలు అందించే విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా ఎలాంటి సేవలు వారికి ప్రభుత్వం అందజేస్తుందో పూర్తి స్థాయిలో తెలియ జేసేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో వైద్యాధికారులు గిరీష రెడ్డి, విజయలక్ష్మి, జడ్పిటిసి సోమశేఖర రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీడీవో వరప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి- పలమనేరు: ఈ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్, పలమనే మండల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ అండ్ సెలెక్షన్ కార్యక్రమం ను ప్రభుత్వ బాలుర పాఠశాల పలమనేరులో విద్యా శాఖాధికారులు పి లీలారాణి, బాలసుందరం ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు . పలమనేరు మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లోని అండర్ -14, 17 సంవత్సరాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మూడు రోజులు పాటు నిర్వహిస్తారు. ఈ ఆటల పోటీలలో సెలెక్ట్ అయిన విద్యార్థులను పలమనేరు నియోజక వర్గం స్థాయి లో సెలక్షన్స్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కన్నయ ,బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషేర్ , అన్ని ప్రభుత్వ పాఠశాల పీడీలు, సిఆర్ పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు వైసిపి నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి కార్వేటినగరం : రాష్ట్ర డిప్యూటీ సీఎం కళాత్తూరు నారాయణ స్వామికి గురువారం పెళ్లి రోజు సందర్భంగా మండల జెసిఎస్ కన్వీనర్ పురంధర్, సర్పంచ్ గుణవతి లోకనాథం నాయుడు, స్వీట్లు పండ్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పదవులు పొంది నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. వీరి వెంట సింగిల్ విండో డైరెక్టర్ ఏకాంబరం, శేఖర్ ఉన్నారు.



ప్రజాశక్తి -వెదురుకుప్పం: డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామికి వెదురుకుప్పం వైసిపి నాయకులు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పెరుమాళ్ళపల్లె ఎంపీటీసీ తోకల మురళి ఆధ్వర్యంలో ఆయన నివాసానికి వెళ్లి ఆ దంపతులకు రోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం ఎంపీటీసీ రాధిక పురంధర్ రెడ్డి, ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ మెంబర్ గఫూర్ పాల్గొన్నారు.